www. aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
adikavi Nannaya University
9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కులసచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 1 | సంచిక :27 | 14-04-2021 | పుటలు : 8

నన్నయ వాణి
స్థాపన : గాంధీ జయంతి
2020
వ్యవస్థాపకులు :
ఆచార్య మొక్కా జగన్నాథ రావు.

## ఉగాది మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వారోత్సవాల ప్రత్యేక సంచిక



### ప్రణుతి

ఉభయగోదావరి జిల్లాల ప్రజల విద్యాభివృద్ధికి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసిన మాన్యులు, మహనీయులు స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు, స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు గారు. విశ్వవిద్యాలయం వారిరువురి ఆత్మ ! వారందించిన స్ఫూర్తితో, వారి ఆశయాల్ని నెరవేర్చటమే మనం చేయగలిగిన పని. అదే వారికిచ్చే ఘన నివాళి!! - నన్నయవాణి



# అందరివాడు అంబేద్కర్

### నన్నయలో ప్రారంభమైన అంబేద్కర్ వారోత్సవాలు అంబేద్కర్ స్టడీ, రిసెర్చ్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తాం వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**07.04.21(మీడియాసెల్)** అంబేద్కర్ అందరివాడని, సమాజహితం కోసం ఆయన చేసిన కృషిని, మేథస్సును అందరికి తెలియజేయచేసేందుకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోఅంబేద్కర్ స్టడీరిసెర్చ్ సెంటర్‌నుఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుఅన్నారు.ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో బుధవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసీహాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వీసీ మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని 7వ తేదినుండి14వ తేది వరకు అంబేద్కర్ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అంబేద్కర్ వారోత్సవాలను నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలిపిన వెంటనే రాష్ట్రంలో మొదటిగా స్పదించిం దినది నన్నయ విశ్వవిద్యాలయమని,వారంరోజుల కార్యక్రమాల ప్రణాళికను సిద్దంచేసి నివేదికనుపంపించామనితెలిపారు. మహనీ యుడు అంబేద్కర్‌విజ్ఞానాన్ని, సమాజహితంకోసం ఆయన చేసిన కృషిని విద్యార్థులందరికి తెలియజేయాలనే ఆలోచనతోపని చేస్తున్నామని అన్నారు. అంబేద్కర్ ఒక వర్గానికో, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని అంబేద్కర్ అందరివాడు అని,ఆయనను ఎలా గౌరవించాలో, ఎలా అనుసరించాలో అందరూ అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రపంచ దేశాలు ఆయన మేధస్సును కొనియాడుతున్నాయని అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను సమాజానికి తెలియజేసే విధంగా అంబేద్కర్ స్టడీ రిసెర్చ్‌సెంటర్‌ను విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. వచ్చే అంబేద్కర్‌జయంతినాటికిదానిని కార్యరూపం లోనికి తీసుకువస్తామన్నారు. మెదడును మంచి ఆలోచనలతో నింపుకొని సమాజ హితం కోసం పని చేసిన వారు మహనీయులుగా గుర్తింపు పొందుతారని, అంబేద్కర్ అంటువంటి ఉన్నత ఆలోచనలతో ఎదిగారని అన్నారు. విశ్వవిద్యాలయంలో పని చేసే ప్రతి ఒక్కరూ ఉన్నత ఆలోచనలతో విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అంబేద్కర్ వారోత్సవాల కార్యక్రమాలలో విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు.



రిజిస్ట్రార్ ఆచార్య.టి.అశోక్ మాట్లాడుతూ నేను అనే భావనతో కాకుండా నాదేశం అనే భావనతో అంబేద్కర్ జీవించారని అటువంటి మార్గంలో మనం మన విశ్వవిద్యాలయం కోసం పని చేయాలన్నారు. అనంతరం అన్ని తరగతుల్లో విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రను ఆయా విభాగాల అధ్యాపకులు వివరించారు. సాయంత్రం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో అంబేద్కర్ చిత్రాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, డీన్స్, కోఆర్డినేటర్లు, అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# “నన్నయ”ను దేశంలో ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దుతాం

### ఎంపీ మార్గాని భరత్ రామ్



**12.04.21(మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని దేశంలోనేఉత్తమవిశ్వవిద్యాలయంగాతీర్చిదిద్దుతామని, క్రీడాభివృద్ధికి కృషి చేస్తామని రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ అన్నారు. విశ్వవిద్యాలయంలో సోమవారం ఎంపీ పర్యటించి క్రీడాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను పరిశీలించారు. విశ్వవిద్యాలయప్రాగణంలోనిడా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికిఎంపీ, వీసీ,రిజిస్ట్రార్‌లు పూలమాలవేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియాసమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో క్రీడాభివృద్ధి కృషి చేస్తున్నామని“కేంద్రఖేలోఇండియా”పథకంలోవిశ్వవిద్యాలయానికి తొలి విడతగా 8.30 కోట్ల రూపాయల నిధులతో వివిధ పనులు చేపట్టేందుకు ఆమోదం లభించిందన్నారు.వీటిలో4.50రూ.కోట్లు మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, 3.80 రూ.కోట్లుతో50మీటర్ల సామర్థ్యంతో స్విమింగ్ పూల్ ఏర్పాటుకు పరిపాలన పరమైన ఆమోదం లభించిందని తెలిపారు. గతంలో ప్రతిపాదించిన మేరకు సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ కు రెండో విడతలో నిధులు విడుదల చేసేందుకు కృషి చేస్తానన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో ఫిల్మ్ ఇన్సిట్యూట్, మానవ వనరుల అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు ఉన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తానన్నారు. అలాగే రాజమహేంద్రవరంలో నన్నయ పేరుతో సాంస్కృతిక మ్యూజియంఏర్పాటుకు,రాజమహేంద్రవరాన్ని సంస్కృతిక నగరంగా గుర్తింపుసాధించేందుకు కృషిచేస్తున్నానని చెప్పారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ అతితక్కువ సమయంలో ఇంత ఎక్కువ మొత్తంలో విశ్వవిద్యాలయ క్రీడాభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంలో ఎంపీ భరత్ విశేషమైన కృషి చేశారని కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్‌లో విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత సహకారాన్ని అందించాలని కోరారు. విశ్వవిద్యాలయానికి గతంలో మంజూరు అయిన 40 కోట్లు రూపాయల నిధులను త్వరతగతిన విడుదల చేయించేందుకు సహకరించాలని కోరారు.గత ఏడాది కాలంగా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రగతి నివేదికను ఎంపీకి వివరించారు. తరువాత యూనివర్సిటీ కన్వెన్షన్‌సెంటర్‌లో నిర్వహించిన కృతజ్ఞాతాభివందన సభలో ఎంపీ భరత్ ను వీసీ మరియు విశ్వవిద్యాలయ అధికారులు శాలువాలతో, గజమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేసారు.ఈ కార్యక్రమంలోరిజిస్ట్రార్‌ఆచార్యటి.అశోక్,ప్రిన్సిపాల్స్ డా.కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్,డా.కె.సుబ్బారావు,విశ్వవిద్యాలయ అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సంపాదకీయం

## సారంగ దరియా!!



సారంగమనేది ఒక వాద్య పరికరం. దానిని ధరించిన మహిళ సారంగదరియ.ఆమె ఒక సౌందర్యరాశి. ఆమె గురించి వాకిట్లో నిలబడి ఆమె భర్త పాడుతున్న పాట...అది రమ్మంటే రాదుర సెలియా... దాని పేరే సారంగదరియా..

అభిమానవతి అయిన స్త్రీ గురించిన పాట అది. సినిమా శక్తివంతమైన మీడియా.ఒక జానపదగేయం మంచి హుషారుని, ఆనందాన్ని కలిగిస్తుంది. బహుశా జానపదులు పాడుకునే పాటలన్నీ కూడా అంతే.

చేసేపని తూగునకు, ఆడే ప్రతి ఆట విశ్వాసానికి,ఊపే ప్రతి ఊయల కదలికకు,ఊరడించే ప్రతి తల్లి గొంతు ఒరవడికి,ఊరడిల్లే ప్రతి శిశువు కేరింతకు,ఊకొట్టే మనవడి హృదయ స్పందనకు, రూపు గొల్పే అమ్మమ్మ తాత గార్ల కథాకథన సంవిధానానికి అనుగుణమైన ఆయా లయల హొయలతో ఒదిగిన పదబంధ విన్యాసమే జానపద సాహిత్యం.

**1846**లో W.J.థామ్స్'ఫోక్‌లోర్'అనేమాటప్రయోగించాడు. తెలుగులో దీనిని జానపద విజ్ఞానం అంటున్నాం. జానపద విజ్ఞానం లో జానపద సాహిత్యం అంతర్భాగం.

జానపదంఅంటే పల్లెగ్రామం. జనపదంలో ఉండేవారు జానపదులు. జానపదులకు సంబంధించింది జానపదం. జనజీవనం లోని సర్వాంగాల్నీ జానపద గేయం స్పృశించింది. జానపద గేయ సాహిత్యాన్ని కుప్పగా వేసుకుని విశ్లేషించిన పరిశోధకులందరూ వాటిని స్త్రీల పాటలు, పురుషుల పాటలు అంటూ వర్గీకరణ చేశారు. అయితే ఇవిస్త్రీలే పాడతారని,ఇవి పురుషులే పాడతారని నిర్ధారించడం కష్టం.పురుషుల మనోభావాలను స్త్రీలు, స్త్రీల మనోభావాలను పురుషులు ప్రకటించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. పాఠకుని మనసేనాయికా నాయకులకు నటనాలయం అవుతుంది.

అక్షర జ్ఞానం ఉన్నా,లేకున్నా చరిత్రకందిన కాలం నుంచి జానపదులు గృహ జీవన వ్యవస్థను గౌరవిస్తూ, కుటుంబంతో మమేకమవుతూ వినోదంకోసం,సరసవిరసాల కోసం, పరమార్థం కోసం సృష్టించుకున్న సాహిత్యం ఉంది. అదంతా మౌఖికమైంది. ఒకరి నుండి ఒకరికి ప్రసరిస్తూ సజీవంగా నిలిచింది.పరిశోధకుల సేకరణతో పుస్తకాల్లో ప్రస్తుతం భద్రంగానేఉంది. ఈ సందర్భంలో జానపద విజ్ఞాన,సాహిత్య పరిశోధకులైన మహనీయులు నేదునూరి గంగాధరం,హరి ఆది శేషువు, బిరుదురాజు రామరాజు, తంగిరాల వెంకట సుబ్బారావు, ఆర్వియస్. సుందరం,నాయని కృష్ణకుమారి, జి.ఎస్.మోహన్, కసిరెడ్డి వెంకటరెడ్డి, పేటశ్రీ వంటి పరిశోధక ఆచార్యుల కృషిని మనం గుర్తు చేసుకోవాలి.

కొనకళ్ళ వెంకటరత్నం గారు 'బంగారిమామ'పాటల్లో "మొక్కజొన్న తోటలో ముసిరిన చీకట్లలో మంచెకాడ కలుసుకో... పాట సినిమా ద్వారా సూపర్ హిట్ అయింది. లేకపోతే మనకు ఆ పాట తెలిసేది కాదు. అన్నమయ్య సినిమా ద్వారా ఆయన సంకీర్తనలసారం సామాన్య జనులకు అందింది. ఇవాళ వంగపండు ప్రసాద్ గారి 'ఏం పిల్లడో ఎల్దమొస్తవా...' బోనెల అసిరయ్య గారి జముకుల పాట "నీపక్కన పడ్డాది సూడోలి పిల్ల నాదీ నక్కిలీసు గొలుసు.." పాటలు ప్రేక్షక హృదయాలకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి. ఆ వరుసలోనే అజ్ఞాత కర్తృత్వమైన సారంగదరియా పాట ప్రేక్షక హృదయాలను పరవసింపజేస్తుంది.గొప్ప సాహిత్యాన్ని సృష్టించిన జానపదులకు అక్షర నీరాజనం.

చెంగిజ్ ఐతోమాతోవ్ 'తల్లీ భూదేవి' నవలలో... "పాట మనిషి మనసును శుద్ధిచేస్తుంది" అనే మాట మాత్రం అక్షర సత్యం!!

— డా.తలారి వాసు.

## ప్రతిభా వాణి

# శ్రీ బాబాసాహెబ్ అంబేద్కర్

(14/04/1891 - 06/12/1956)



మట్టిలోనేమాణిక్యంఉంటుంది.
జాతి అనర్ఘరత్నాలు కొన్నిఅటువంటివే!

ఒక జాతిసంస్కృతి పరిణతి సాధిస్తున్న దశలో అవసరమైన సంస్కరణలు అప్రయత్నంగానే ఆ జాతిలో జరుగుతుంటాయి.బాహ్యాంతరంగాల ప్రక్షాళన జరిగినపుడే సమాజంలో సర్వోన్నతమైన సహజీవనం సంతరించు కుంటుంది. అందుకు కారకులైన వారు జాతిరత్నాలవుతారు.వారుగడపినజీవితంభయంకరం. వారి ఆర్థికస్థితి గతుల వలన, సమాజంలోని అస్పృశ్యత అనే నేరంవలన,వారుపడిన అవమానాలవలనను,వారు ఒలికించినకన్నీటివలన,కష్టాలస్వేదం వలన వారు పయనించిన చీకటి వలనువారు పట్టుదలతో కృషిచేసి సాధించిన విజయ పరంపర వలన వారిజీవితం చరితార్థమవుతుంది. ఆదర్శప్రాయమౌతుంది.అటువంటి వారిలో నిక్కమైన 'భారతరత్న'–
డా.భీంరావ్ రాంజీ అంబేద్కర్.బాబాసాహెబ్–
దీనజనాళి రక్షకుడు. ధీరుడు. మానధనుడు జ్ఞాని. మార్గదర్శి.లండన్‌లోలా చదివినధీశాలి.కులదౌష్ట్యాన్ని చీల్చి చెండాడినపండితుడు.జ్ఞానతృష్ణ, నీతిస్ఫూర్తి గలమహనీయుడు.అప్పుడే కన్నుతెరచిన స్వతంత్రదేశానికి రాజ్యాంగరక్షణ,పాలన దక్షత కరపిన–
"Leader of the depressed masses!

బడుగువర్గాలవారికి భగవంతుడు! ఊరూర విగ్రహాలు వెలసినవాయనకి.అధోజగత్సహోదరులకి అత్యున్నత స్థానం అందించిన "అభినవమనువు"!
"మూక నాయకుడు"!

సమానత్వం– ఇది అందరూ కోరేది.కాని సమాజంలో సమకూడనిది. కులం, మతం, ధనం, వంటివి ఎన్నో అంతరాలకి కారణమై సమాజం అస్తవ్యస్తమైపోతుంది.
'ఆత్మవత్సర్వభూతాని'–అన్న ఉపనిషద్వాక్యం సాధించటానికి కారణజన్ములు కొందరవతరిస్తారు.
సమతా సాధనకి దోహదం చేస్తారు. అటువంటి వారిలో అగ్రేసరుడు అంబేద్కర్. న్యాయ–ఆర్థిక– రాజకీయ – సంస్కరణాది అంశాలలో నిష్ణాతుడు.భారతరాజ్యాంగ నిర్మాత.స్వతంత్రసమరయోధుడు.వాదనిపుణతగలవక్త. సత్యాగ్రహోద్యమనేత. The Evolution of Provincial Finance in British India –ఆయన సిద్ధాంతగ్రంథం.
విశ్వవిద్యాలయం ఆచార్యుడు.బహిష్కృతహితకారిణిసభా స్థాపకుడు అస్పృశ్యుల్ని హరిజనుల నటాన్ని వ్యతిరేకించారు.పండిట్ నెహ్రూజీ కేబినెట్‌లో మొదటిన్యాయ శాఖామాత్యులు.రాజ్యాంగకమిటీ ఛైర్మన్.
1948Febనాటికే ఆయన రాజ్యాంగాన్ని నిర్మించారు.
"హిందువుగాజన్మించాను.అదినాచేతిలో లేదు. హిందువుగా మాత్రం మరణించను!"
అన్నారాయన. బౌద్ధ మతం స్వీకరించారు.ఆయన సమాధి ఈ జాతిజనులకి– నిజమైన"చైతన్య భూమి!"

**– పొన్నపల్లి శ్రీరామారావు.**
**ట్రెజరర్,శ్రీ వై.ఎన్.కళాశాల, నరసాపురం.**



# ఉగాది

**– శ్రీ పాటిల్ నారాయణరెడ్డి**
**(ఆచారాలు –శాస్త్రీయత గ్రంథం నుండి..)**

యుగ శబ్దమునుండి జన్మించినది యోగము. తక్కువగానూ కనిపించును. వసంత ఋతువు మొదలవు యుగమునగా సామాన్య అర్థంలో జంట అని అర్థము. చునే నూతన చర్మము వచ్చి శరీరమునకు నవచైతన్యము విశేషార్థంలో కాల విభాగము, గ్రహ విభాగమునునవి లభించును. పాము తన కుబుసము విడిచినట్లు పక్షులు నూతన రాశులలో కలిసిడి కాలము కాబట్టి దానికి తమ (నెమలి మొదలగునవి) ఈకలు రాల్చినట్లు, యుగము అని పేరు వచ్చినది. యుగమునకు వికృతి వృక్షములు ఆకులు రాల్చి క్రొత్తగా చిగుళ్లను సంతరించు రూపం ఉగము – అదియే యుగాది లేక ఉగాది అయినది. కొనును. ఇది ప్రకృతి నియమమై ఉన్నది. ఈ వ్యత్యాసము ఉగస్య ఆది – ఉగాది: ఉగ అనగా నక్షత్రపు చైత్రము నుంచి అనగా వసంత ఋతువుతో ప్రారంభమగును. పునః శిశిరఋతువు వరకు జరుగుచు (అనగా నడక అని అర్థము. నక్షత్రముల నడక ప్రారంభించిన చిగుళ్లు, ఆకులు గట్టిపడి పూలుపండ్లు తయారగుట అనగా సృష్టి ఆరంభము అయిన కాలము యొక్క ఆది మొదలగు కార్యక్రమాలు జరుగుతూ) వసంత ఋతువు ఉగాది అయినది. నుంచి యధాప్రకారం కొత్త జీవితం ప్రారంభమగును. చాంద్రమాన రీత్యా ఉగాదిని ఆచరించువారు దీనిని సైక్లిక్ ఆర్డర్ అని చెప్పవచ్చును. చైత్రమాసం నుండే ఆచరింతురు. ఈ మాసమునకు నూతన సంవత్సర కీర్తనతో అభ్యంగన స్నానంతో చైత్రమని పేరు ఎందుకు వచ్చినది? పౌర్ణమినాడు చంద్రుడు ఏ నక్షత్రమందు నుండునో ఆ నక్షత్రపు పేరు దినచర్య ప్రారంభమగును. ప్రతి గృహమందు ధ్వజారోహణం చేయవలెను. వేపాకులను నమలవలయును. వేప ఆ మాసమున ఉంచినారు. చైత్రమాస మందు పౌర్ణమి పువ్వుతో చేసిన పచ్చడి షడ్రుచులు కలదిగా తయారుచేసి దినమందు చంద్రుడు చిత్రా నక్షత్రంనందు ఉండుటచేతిన వలయును. తదుపరి నూతన వస్త్రములు ధరించి ఆ మాసమునకు చైత్రమాసం అన్నారు.నిత్యకర్మ పూర్తిచేసుకుని పంచవిధ భక్ష్యములతో భోజనము మాసముల కన్న ఋతువులను ప్రత్యేకముగాచేసి పిమ్మట పంచాంగ శ్రవణము చేయదగును. ఆ రోజు పరిగణనములోనికి తీసుకొని ఉగాదిని చైత్రమాసం నుండినుండి వసంత నవరాత్రులు ప్రారంభమగును. ప్రారంభించినారు. శిశిర ఋతువు అనగా చలికాలమువేప పూతను పొడి చేసి అందులో ఉప్పు), ఇంగువ, పోయి చైత్ర మాసం నుండి వసంత ఋతువు ప్రారంభ మగును. ఈ కాలములో చెట్లు చిగుర్చి పూతలు మిరియాలు, జీలకర్ర, వాము కలిపి పచ్చడి చేసి సేవిస్తే పూయును. కోయిల కూజితములు, సన్నజాజులు మల్లెల సర్వరోగ నివారణమగునని ఆయుర్వేదమున చెప్పబడియున్నది. పరిమళాలు వసంత ఋతువులో ఆహ్లాదమును కలిగించును. ఇదే రీతి మనుష్యుని శరీరమందు కూడా వేప, బెల్లము రోగనివారకము అని అందరికీ కొన్ని మార్పులు కలుగును. శిశిరఋతువు నందు శరీరపు తెలిసిన విషయమే. ముఖ్యముగా మసూచి ఆటలమ్మలకు చర్మమున చిన్న చిన్న పొక్కుల మూలకముగా పొట్టు రామబాణం వలె పని చేయును. ఒకవేళ పై రోగములు పోవును. ఇది కొందరిలో చాలా స్ఫుటముగాను కొందరిలో వచ్చి రోగి బాధపడుచున్న రోగి దగ్గర వేప మండలు ఉంచుట ఈనాడు సంప్రదాయమై యున్నది. కురుపులు గుణమగుటకు వేప ఆకులను నూరి వానిపై నుంచి కట్టుకట్టుట కూడా అనుభవములో నున్నది. కురుపులు మేలు అయిన తర్వాత వేప ఆకు వేసి కాచిన నీటిని స్నానము చేయించుట కూడా పూర్వం నుంచి ఈనాటి వరకు అలవాటులో ఉన్నది. దీనితో వేప పైరోగములకు మంచి నిరోధకమని తెలియుచున్నది. మసూచికి వసంత సంభవా పాపరుజా అని పేర్లు ఉన్నవి. నవీన శాస్త్రజ్ఞులు ఇది శాస్త్రీయమైన పద్ధతే అని నిరూపించినారు.

మనుష్యుని శరీరమునందు జఠర కోశము ఎంత ముఖ్యమో అట్లే పిత్త కోశము కూడా చాలా ముఖ్యమైనది. పిత్త రసము ఎక్కువైనను తక్కువ అయిననూ కష్టమే. సమముగా ఉత్పన్నము కావలెను. ప్రపంచంలో ఎక్కువ రకాల పుష్పాలు వికసించేది ఈ రుతువుల్లోనే. ఆ పుష్ప మకరంద సుగంధాలు ప్రకృతికి ఉన్న అమృతత్వాన్ని అధికము చేసి ఎన్నో రోగాలు తగ్గుటకు తోడ్పడతాయి.

ఆటలమ్మ, మసూచి మొదలగునవి వచ్చి నివారణ పొందిన తర్వాత దేహమునకు శాంతిని పెంపొందింప చేయుట కొరకు పెరుగు అన్నమును తినిపించుట వాడుక అయిఉన్నది. ఉగాది దినాన వేప బెల్లము తినుటచే సంభవింపవచ్చు ఇతర ఉపద్రవములను అనగా ఎక్కువ ఉష్ణమును నిలుపుట కొరకు శరీరమును ఒక స్థిమితంగా ఉంచుటకు దాదాపు పదిహేను దినములు విడిచి, చైత్ర పౌర్ణమి దినాన పెరుగు అన్నమును తప్పక తినవలెనని పెద్దలు నియమము చేసినారు. చిత్ర పూర్ణిమ అని ఆనాటి పౌర్ణమిని పిలుతురు. ఆ దినమున చిత్రాన్నము (కలర్డ్ రైస్) పెరుగు అన్నము తినవలెనని నిర్ణయించినారు. శరీరములోని ఉష్ణ అంశమును తగ్గించి శరీరమునకు శీతమును పెంపొందింప చేయుటకు ఈ రీతి నియమమును గావించినారు.

**నిస్సహాయతా యుగం అంతమై నూతన శకం ఆరంభమైంది. ఆత్మగౌరవంతో బ్రతకడం నేర్చుకొండి - అంబేద్కర్**

# పూలే ఆశయాలు ఆచరణాత్మకం



## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు

**11.04.2021,మీడియాసెల్ :-** సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావుపూలే ఆశయాలు ఆచరణాత్మక మైనవని, భవితరాలకు వాటిని అందిచాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూని వర్సిటీ ఈసీ హాల్‌లో జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన ఆలోచనలతో, ప్రతీకూల పరిస్థితుల్లో కూడా సమాజహితం కోసంపని చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని అన్నారు. స్త్రీ విద్య అవసరాన్ని తెలియజేసి సంఘ సంస్కరణకు పూనుకున్న మహనీయు డని,సావిత్రీబాయి ఆయన బాటలో నడిచి మహిళాభ్యుదయానికి కృషి చేశారని తెలిపారు. పూలేఆశయాలకు అనుగుణంగా నడుచుకొని సమాజహితం కోసం పాటుపడాలని సూచించారు. ప్రశ్నించే తత్వం కంటే పనిచేసేతత్వం తోనే ఫలితాలు అధికంగా వస్తాయని తెలియజేసారు.విశ్వ విద్యా లయ సిబ్బంది అంత తమ పనిని తాము సమగ్రంగా నిర్వహించాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ప్రిన్సిపాల్స్ డా.కె.రమనేశ్వరి, డా.కె.సుబ్బారావు, డీన్స్ ఆచార్య వై.శ్రీనివాసరావు, డా.ఎ.మట్టారెడ్డి, డా.ఎన్.ఉదయ్ భాస్కర్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియా రాణి,డా.ఎం.గోపాల కృష్ణ,ఫైనాన్స్ ఆఫీసర్ సత్య నారాయణ అధ్యాపకులు పాల్గొన్నారు.

# మహనీయుడు

# బాబు జగజ్జీవన్ రామ్

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



**05.04.2021, మీడియా సెల్ :-** సమసమాజ కోసం అలుపెరగనిపోరాటం చేసిన సంఘసంస్కర్త బాబు జగజ్జీవన్‌రామ్ అని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. యూనివర్సిటీ ఈసీ హాల్‌లో సోమవారం జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి వీసీ పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరదృష్టితో, దీర్ఘకాలిక ప్రణాళికా రచనలతో తిరుగులేని నాయకుడుగా బాబు జగ్జీవన్ రామ్ ఎదిగారని అన్నారు.స్వతంత్ర భారతావని తొలిదళిత ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత పార్లమెంటులో వరుసగావివిధ మంత్రి పదవులు నిర్వహించిన మహా నాయకుడు అని కొనియాడారు, అంటరానితనం నిర్మూలించడానికి కృషి చేసిన వారిలో ప్రముఖుడని, దళితుల సామాజిక రాజకీయ హక్కుల గురించి ధైర్యంగా వాదించిన వ్యక్తి,బాబూజి చిన్నతనం నుంచే కులవివక్షను రూపుమాపేందుకు కృషి చేసారుని పేర్కొన్నారు.రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఈసీ మెంబెర్ డా.బి.జగన్మోహనరెడ్డి, ప్రిన్సిపాల్స్ డా.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.పి.వెంకటేశ్వరరావు,సిఈ ఎస్.లింగారెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.ఎం.గోపాలకృష్ణ తదితరులుపాల్గొన్నారు.

# వలసవాదంతో దేశం నష్టపోయింది

## తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రత్యేకాధికారి ఆచార్య కొట్టి శ్రీరమేశ్



**06.04.2021,మీడియాసెల్:-**వలసవాదవిధానాలతో భారతదేశంఎంతో నష్టపోయిందని, పాశ్చాత్య దేశాలు అభివృద్ధినిసాధించాయని తాడేపల్లిగూడెం క్యాంపస్ ప్రత్యేకాధికారి ఆచార్య కొట్టి శ్రీరమేశ్ అన్నారు. విశ్వవిద్యాలయం సెమినార్ హాల్ లో మంగళవారం 'వినిమయ' లెక్చర్ క్లబ్ లో ఆచార్య కొట్టి శ్రీరమేశ్ "వలసవాదప్రభావాలు"అనే అంశంపై ఉపన్యసించారు. ఆయన మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలకు నెలవైన భారతదేశానికి పాశ్చాత్య దేశాల వారు వలస వచ్చి భారతదేశ ఔనత్యాన్ని దెబ్బతీశారనిఅన్నారు. వలసవాదం తోనేల,సంపద ఆక్రమణకు గురికావడమే కాకుండాసంస్కృతి, సంప్రదాయాలు, విజ్ఞానం, మూల్యం చెల్లించలేని సామర్థ్యాలు ఆక్రమణకు గురయ్యాయని తెలిపారు. వలసవాద ప్రభావం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలపైకూడా విప్లవాత్మక మార్పులను చూపించిందన్నారు. పాశ్చాత్యులు భారతదేశానికి రాకముందు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం 23 శాతానికి ఉండేదని స్వాతంత్ర్యానంతరం 4 శాతానికి పడిపోయిందని అన్నారు. భారతదేశంలో ఎంతో విలువైన ఖనిజ సంపద, ముడిసరుకులను ఎగుమతి చేసుకొని 1860వ దశకంలో పాశ్చాత్య దేశాల పరిశ్రమలు అభివృద్ధి చెందాయని చెప్పారు.ప్రముఖ రచయిత శశిథరూర్ ఉపన్యాసాన్ని పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ప్రసారం చేసారు.అనంతర వలసవాదం పై ఉపన్యసించిన ఆచార్య కొట్టి శ్రీరమేశ్‌ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అభినందించారు. అధ్యాపకులంతా తప్పనిసరిగా వినిమయ లెక్చర్ క్లబ్‌కు హాజరై అన్నిరంగాలలో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, వినిమయ కోఆర్డినేటర్ డా.వి.పెర్సిస్, విశ్వవిద్యాలయ అధికారులు మరియు అధ్యాపకులు,పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయకళాశాలలు నాణ్యతతో పని చేయాలి

## వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు



**09.04.2021,మీడియా సెల్ :-** సమాజ భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాణ్యమైన న్యాయవాదులను సమాజానికి అందించాల్సిన బాధ్యత న్యాయ కళాశాలలపై ఉందని, ఎంతో బాధ్యతతో నాణ్యతగా కళాశాలలు వ్యవహరించాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావుఅన్నారు.ఇటీవల న్యాయ కళాశా లలపై వస్తున్న ఆరోపణలపై అనుబంధ న్యాయకళాశాలల యాజమాన్యలతో ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజానికి న్యాయాన్ని, ధర్మాన్ని చేప్పాల్సిన న్యాయవాదులకు నాణ్యమైన న్యాయవిద్యను బోధించాల్సిన అపారమైన బాధ్యత న్యాయ కళాశాలలపై ఉందనిఅన్నారు.

ఉభయగోదావరి జిల్లాల్లో కాకినాడలోని పి.ఎస్.ఆర్. లా కాలేజ్, కాకినాడ రాజీవ్‌గాంధీలాకాలేజ్, రాజమండ్రి శ్రీగురాల సత్యేంద్ర మెమోరియల్‌లాకాలేజ్,భీమవరంలో డి.ఎన్. ఆర్ కాలేజ్‌ఆఫ్‌లా ఉన్నాయని తెలిపారు.న్యాయకళాశాలల్లో తరగతుల నిర్వహణ, వసతులు,కోర్టురూమ్స్,విద్యార్థులు అధ్యాపకుల హాజరు, పాఠ్యాం శాల బోధన పద్దతులు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన న్యాయవాదులను అందించాలని అన్నారు. న్యాయ కళాశాలలు నాణ్యతగా పనిచేసి సమాజానికి గొప్ప న్యాయ వాదులను అందించాలని చెప్పారు. త్వరలో న్యాయకళాశాలలపై ప్రత్యేక పరిశీలన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. న్యాయ కళాశాలల నాణ్యత ప్రమాణాలను కమిటీ అధ్యయనం చేసి నివేదికను సమర్పిస్తుందని వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా.ఎం.కమల కుమారి, అసోసియేట్‌డీన్ డా.పి.వెంకటేశ్వరరావు, ఫాకల్టీ అసోసియేట్ డా.పడాల రాజశేఖర్ ఆయాకళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఫ్యాకల్టీ అసోసియేట్లుగా బాధ్యతలు



**10.04.2021, మీడియా సెల్ :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇద్దరు సహాయాచార్యులను ఫ్యాకల్టీ అసోసియేట్లుగా నియమించారు. దీనికి సంబంధించిన ప్రోసిడింగ్స్ ను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు వారికి అందజేసి వివరాలను తెలియ జేసారు. మేనేజ్మెంట్ సహాయాచార్యు లు అరిగెల శ్రీనివాసరావును పరీక్షా విభాగంలో మరియు ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాలలో ఫ్యాకల్టీ అసోసియేట్ గా, జువాలజీ విభాగానికి చెందిన కె. సతీష్ కుమార్ ను డా. బి.ఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఫ్యాకల్టీ అసోసియేట్ గా నియమించామన్నారు. అలాగే యూనివర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్‌గా డా.బి.జగన్మోహన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించామన్నారు. ఇప్పటివరకు ప్లేస్మెంట్ ఆఫీసర్‌గా సేవలందించిన డా.పి.వెంకటేశ్వరరావును సన్మానించి అభినందనలు తెలియజేశారు. నియామక పత్రాలనువారికిఅందజేసి సమర్థవంతం గా విధులు నిర్వహించి విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని తెలియజేసారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ నూతనంగా నియమితులైన అధ్యాపకు లకు అభినందనలు తెలియజేసారు.

# విలువైన గ్రంథాల బహూకరణ



హైదరాబాద్‌లోని జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థలో సీనియర్ సైంటిస్ట్,డిప్యూటీ డైరెక్టర్‌గా మూడున్నర దశాబ్దాలకుపైగా విశేషమైన సేవలందించిన డా.దాసు అచ్యుతరావునన్నయ విశ్వ విద్యాలయానికి విలువైన 300 గ్రంథాలను బహూకరించారు.ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ,అచ్యుతరావు'మహాకవి దాసు శ్రీరాములు' ముని మనుమలని,వారు జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ ద్వారా ఎన్నో విశేషమైన సేవలు అందించారని, వారివద్దగల విలువైన పుస్తకాలు నన్నయ విశ్వవిద్యాలయ విద్యార్థులకుఉపయోగపడేలా ఉండాలని,విశ్వ విద్యాలయానికి విలువైన గ్రంథాలను సేకరిస్తున్న డా.తలారి వాసుకి అందజేశా రని తెలిపారు.వివిధ విషయాలకు సంబంధించిన విలువైన పుస్తకాలను అందజేసినందుకు డా.దాసు అచ్యుతరావు గారికి కృతజ్ఞతలను తెలియజేశారు.గ్రంథ బహూకరణ చేసిన వారి అరుదైన పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించుకుని విస్తృత అధ్యయనం ద్వారా మరిన్ని విషయాలు తెలుసు కోవాలని సూచించారు.

# కాకినాడ,గూడెం ప్రాంగణంలో అంబేద్కర్ వారోత్సవాలు




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం, కాకినాడ ప్రాంగణంలో అంబేద్కర్ వారోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వీసీ ఆదేశాల మేరకు ఆయా క్యాంపస్లో ప్రత్యేక అధికారులు స్వయంగా పాల్గొని విద్యార్థులను, అధ్యాపకులను ప్రోత్సహిస్తు కార్యక్రమాలను చేపట్టారు.అంబేద్కర్ ఆలోచనా విధానాలను అనుసరించాలని తెలియజేశారు.

విజయాలు కాదు.. విలువలు ముఖ్యం! - ఐన్ స్టీన్




# వారోత్సవ విశేషాలు

## అంబేద్కర్ గ్రీన్ డ్రైవ్ ప్రోగ్రామ్




**11.04.2021, మీడియా సెల్ :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ గ్రీన్ డ్రైవ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ ఆవరణలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదివారం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ మండుతున్న ఎండల నుండి సేదతీరేందుకు, వాతావరణంలోని కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పచ్చని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దాలనే ఆలోచనలో భాగంగా ఏ కార్యక్రమంలోనైన మొక్కలు నాటడం సంప్రదాయంగా పాటిస్తున్నామన్నారు. ఇటువంటి మంచి అలవాటు విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులు వ్యక్తిగతంగా కూడా అలవర్చుకోవాలని తెలిపారు. పచ్చదానాన్ని పెంపొందించుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. పరిసరాలను కాలుష్య రహితంగా ఉంచడమే నిజమైన స్వచ్ఛ భారత్ అని తెలియజేశారు. అంబేద్కర్ వారోత్సవాలను నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో విద్యార్థులంతా భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నినాదాలతో విద్యార్థుల మార్చ్ పాస్ట్



**09.04.2021మీడియాసెల్ :-** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో డా.బి.ఆర్.అంబేద్కర్ నినాదాలతో విద్యార్థులు మార్చ్ పాస్ట్‌ను నిర్వహించారు. అంబేద్కర్ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన మార్చ్ పాస్ట్ ను రిజిస్ట్రార్ ఆచార్య తుపాకుల అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. విశ్వ విద్యాలయ వసతి గృహాల విద్యార్థులు, అధ్యాపకులు చాళుక్య ద్వారం నుండి ప్రధాన మార్గాలలో మార్చ్ పాస్ట్ నిర్వహించి డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సాహంతో అంబేద్కర్ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, అందరూ భాగస్వామ్యం కావలన్నారు. అంబేద్కర్ గారు గ్రంథాలను విస్తృత అధ్యయనం చేస్తూ అపారమైన విజ్ఞానాన్ని సంపాదించుకున్నారని తద్వారా నాయకునిగా ఎదిగారని అన్నారు. నేటి రీడర్లు రేపటి లీడర్లుగా మారతారని విద్యార్థులంతా ఎక్కువ చదవడంపై ఆసక్తి చూపించాలన్నారు. అంబేద్కర్ నినాదాలు ఆచరణాత్మకమైనవని తెలియజేసారు. అంబేద్కర్ వారోత్సవాలను నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో విద్యార్థులంతా పాల్గొని ఆ మహనీయుని స్మరించుకుంటూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం క్యాంపస్ లోని ఆర్ట్స్ అండ్ కామర్స్, సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ కళాశాలల్లో వ్యాసరచన, ప్రహేళిక, వక్తృత్వం, గీతాలాపన పోటీలను నిర్వహించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు డా.బి.జగన్మోహనరెడ్డి, డా.కె.రమణేశ్వరి, డా.కె.సుబ్బారావు, డా.పి.వెంకటేశ్వరరావు, డా.ఎం.గోపాలకృష్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎదురీత

అడుగడుగున అస్రృశ్యులు
అని, మనుషుల మాటలు
మోసగిస్తున్నాయి..
ఈ అంధకారంగల మనుషుల మాటల
ఊబి నుంచి స్వేచ్ఛా వాతావరణ మాటలు
పలికిన సమాజంలో ఒక ధీరుని జననం. తన
బాల్యం చాలా ఘోరంగా జరిగింది. బాల్యంలో అమ్మ
నేలకూలింది. వీరు
అస్పృశ్యలని సమాజంలో
అణగద్రొక్కబడ్డారు.
బాల్యం తనని ఆలోచనల ఊపిరిని పురిగొల్పింది.
తండ్రి, తనకు విద్య పట్ల ప్రాముఖ్యతను,
వివరించారు. ...తాను తండ్రి మాటపట్ల ఎంతో శ్రద్ధ
వహించాడు...తండ్రి మాటే ధ్యేయంగా
నడిచాడు..తనని ఈ సమాజం చేతకానివానిగా
చూసింది...అందరూ తనని
అంటారానివాడని పిలుపు చేత ముద్రించబడినాడు...
దేహం దాహం కొరకు అంగలార్చిన క్షణం...
ఒక సంఘటన నీటి కొరకు
దప్పికొనిన క్షణాలు అవి...ఆ సమయంలో ఒక
ఇంటి తలుపు తట్టి అమ్మా.. దాహంగా ఉంది నీరు
ఇవ్వగలరా అని అడిగాడు...ఆ తల్లి నీటిని
ఇచ్చి...మీరు యే కులం వారు అని అడిగింది.
దానికి మెహర్ కులం వారిమని చెప్పాడు...వెంటనే
ఆమె మీరు అస్రృశ్యులు వారు ఇక ఏముంది అంతా
మైలే అని చెప్పి బయటకు వెళ్ళిపొమ్మంది.
చదువుల్లో కూడా తనని అంటరానివాడని చూసారు,
తోటిపిల్లలు కూడ తనని ఏడిపించారు.., చివరికి
గురువు కూడా అల్లరి చేశాడు...
అస్పృశ్యుడని...చివరిగా ..
తన బాటలో ప్రతి చోట అవమానాలు, ఆస్రృశ్యులని
చులకనచేసిన క్షణలెన్నో..
అవమానాలనందు దృఢంగా నిలబడ్డాడు..
అలాసాధించిన విజయలెన్నో,ఛేదించిన
అవమానలెన్నో...ఈ దేశ నిర్మాణకర్త,
రాజ్యాంగ నిర్మాణకర్త
భారతరత్నజి
మన అంబేద్కర్ ...

కోమారపు సురేష్
B.sc.పి.ఆర్. కళాశాల.కాకినాడ



## అతడే మా దేవుడు

అవును...మాకతడే దేవుడు..!
చీకటిని చీల్చిన ధీరుడు..!!
మా వెతల వెలివాడల్లోకి...
వెలుగులు తెచ్చినసూర్యుడు...!!
అతడే లేక పోతే....
మా బ్రతుకుల్లో ఇంకా అంధకారమే..!
అడుగడుగునా ఛీత్కారమే! మాకు..
హక్కుల మాటేమో గాని,
మెతుకులు కూడా దొరికేవే కావు..!
అర్థాకలితో,కాలే కడుపులతో...
అంటుడు, ముట్టుడు జాడ్యాలతో..
జీవిత కాలమంతా..కృంగి కృశించేటోళ్లం..!!
అనాదిగా...మనువాదం అనే పెనుభూతం..
మమ్మల్ని పట్టి పీడించి మా
బ్రతుకులనుమసిచేసింది..!!!
ఆయన చేతి రాతే కదా...
మా తలరాతను మార్చింది..!
ఆ మహమ్మారి మనుస్మృతిని..
మంటల్లో కాల్చేసింది..!!
కుల రక్కసికి కుత్తుక కోసి..
మా బ్రతుకులకు ఒక మార్గం చూపించింది...!!!
అతడు దీక్ష పూనకుంటే...
అక్షరం ఇంకా మాకు అందని ద్రాక్షే ..!
అతని త్యాగ ఫలితమే కదా..
స్వేచ్ఛా - సమన్యాయం..
సౌభ్రాత్రం - లౌకికవాదం
ప్రస్తుత మన భారత రాజ్యాంగం..!!
అతడే కదా...అతివల హక్కుల కోసం..
అమాత్య కొలువును సైతం
తృణప్రాయంగా వదిలేసింది..!
అతడే కదా..కార్మికుల హక్కుల కోసం..
కనీస పనివేళల కోసం..నిర్విరామమైన కృషి చేసి
కార్మిక చట్టాలను తెచ్చి..కార్మిక జీవితాలను...
నవక్రాంతి పథంలో నడిపింది..!!
నిజంగానే,అతడే మా దేవుడు.
చీకటిని చీల్చిన ధీరుడు..మా వెతల వెలివాడల్లోకి
వెలుగులు తెచ్చిన సూర్యుడు..!!
అమరుడు, మా అంబేద్కరుడు!

బత్తుల మురళీకృష్ణ
దళిత చైతన్య వేదిక,రాజోలు



జగ్జీవన్ రాం(ఏప్రిల్ 5,1908-జులై 6 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. బీహార్‌లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించి సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమైనవి.

అక్షర నివాళి...నన్నయవాణి



నివాళులు అర్పిస్తున్న ఎంపీ, వీసీ, రిజిస్ట్రార్



క్రీడా పోటీలు



విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

## నన్నయలో అంబేద్కర్ జయంతి వారోత్సవాలు

### బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ జగన్నాథరావు



**06.04.2021, మీడియాసెల్ :-** డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 7వ తేది నుండి 14వ తేది వరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ వారోత్సవాలను నిర్వహిస్తు న్నామని,ఈ ఉత్సవాలను అందరూ విజయవంతం చేయాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. విశ్వవిద్యాలయంలో మంగళవారం అంబేద్కర్ వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్ ను వీసీ విడుదల చేసి వివరాలను తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నమని తెలిపారు. 7వతేదిఅంబేద్కర్ జీవితచరిత్రపై అవగాహనకల్పించడం,8న మార్చ్-పాస్ట్ మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ రన్, 9వ తేదిన వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, పాటల పోటీల నిర్వహణ, 10న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పోర్ట్స్ మీట్: క్రికెట్, బ్యాడ్మింటన్ మరియు అథ్లెటిక్స్ వంటి పోటీలు జరుగుతాయి. 11న గ్రీన్ డ్రైవ్ %--% మొక్కలు నాటడం, 12న జాతీయవిద్యావిధానంపై సెమినార్,13న అంబేద్కర్ ఆలోచనలు,ఆదర్శాలు మరియు దాని ప్రభావంపై వెబినార్, 14వ తేదిన అంబేద్కర్ జయంతి వేడుక మరియు విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతాయని తెలిపారు. వారం రోజుల కార్యక్రమాలను ఆయా విభాగాల వారు నిర్వహిస్తున్నారని వీటిని విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, పి.ఆర్.వో పువ్వల ఆనంద్ పాల్గొన్నారు.

## ఆయన నడిచే విజ్ఞానం

ఆయన పాట నిమ్న వర్గాల పసిడి పూదోట!!
దళితుల పాలిట దేవుడు
దారిద్ర్యరేఖకు దిగువనున్న పేదలకు ఆపన్న హస్తం!!
భారత రాజ్యాంగం రచించి సర్వసత్తాక, సామ్యవాద,
లౌకిక,ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా విశ్వానికి చాటేలా చేసిన ధీరుడు!!
అంటరానితనాన్ని అధఃపాతాళానికి తొక్కేసిన అపర కృషీవలుడు!!
సమన్యాయానికై, సమ సమాజానికై విజయం సాధించిన మహోన్నత మూర్తి!!

జానీ తక్కెడశిల

అంబేద్కర్ లైబ్రరీ వద్ద వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు






అంబేద్కర్ వెబినార్లలో మాట్లాడుతున్న వీసీ




# సామాజిక హక్కుల ప్రదాత !

## అభివందనం!!

బడుగు వర్గాల కోసం జన్మించిన మహాశయా!

నీ జననం.. జాతి,కుల అహంకార, వివక్షకు మరణం! నిమ్న వర్గాలు మనగలగటానికి ఆధారం!! ఊరి చివరి మనుషుల్ని ఊరిలోనికి, బడి లోనికి తీసుకు వచ్చి ప్రజా ప్రతినిధులుగా చేశావు. ఆకాశంలో నిలబెట్టి, అందలం ఎక్కించావు. నీవు లేకుంటే, ఈ ఖ్యాతి, విలువ, అధికారం ఎక్కడివి?!
ఆరిపోయే జీవితాల్ని వెలిగించావు.. అనగారిన వారికి రాజువి, రారాజువి. నవభారత సారధివి,రాజ్యాంగ సృష్టికర్తవి.
నీ జననం.. సమాజానికి స్వేచ్ఛ, సమానత్వం ఇచ్చింది. కన్నీటిని తుడిచి ఆనందాన్ని నింపింది.నీ జననం..భారతావనికి ఆభరణం! నీ జననం.. సర్వలోకానికి కీర్తిప్రతిష్ఠం!!

**– కె.సంపత్ కుమార్**

**(పూర్వ విద్యార్థి) అధ్యాపకులు, కొండవీటి డిగ్రీ కళాశాల, గోపాలపురం.**

### డా. BR అంబేద్కర్

**చదువు:** అందరూ చదువుకోవాలి, అందరికీ అవకాశం కలిగించాలి, అందరూ అభివృద్ధి చెందాలనే ముందుచూపుతో ఆర్టికల్45ను పొందుపరిచారుఅంబేద్కర్.

**కార్మిక జ్యోతి:** దేశాభివృద్ధికి కార్మిక, కర్షకులే పునాది.వారి శ్రమకు తగిన వేతనం పొందాలి.పని సమయం 8 గంటలు మాత్రమే ఉండాలి. అదనంగా పనిచేస్తే అదనపు వేతనం ఇవ్వాలని అన్ని వర్గాలకు న్యాయం చేశారు.

**స్త్రీ హక్కులు:** స్త్రీ, పురుషులిద్దరూ సమానమే. ఇద్దరికీ సమాన హక్కులు ఉండాలన్న ఆలోచనతో ఆస్తి, ఓటు, చదువు, స్వేచ్ఛ, సెలవులు.. ఇలా స్త్రీల హక్కులు కల్పించారు అంబేద్కర్.

**ఆర్థిక దిక్సూచి:** భారతదేశ రిజర్వ్ బ్యాంక్ అంబేద్కర్ ఆలోచనలు రూపం.ఆర్థిక మాంద్యంతో ప్రపంచ అగ్రదేశాలు గజగజ ఒణుకుతుంటే భారతదేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠంగా ఉండటానికిఅంబేద్కర్‌రూపొందించిన ఆర్థిక విధానమే కారణం.

**దేవాలయ ప్రవేశం:** మనుషులంతా ఒక్కటే అని ఎవరైనా ఆలయప్రవేశం చేయవచ్చని దేవునిదృష్టిలో అందరూ సమానమే అని అణగారిన వర్గాలకు దేవాలయ ప్రవేశం కల్పించి బహుజన దేవుడు అంబేద్కర్.

**మద్యపాననిషేధం:** సామాన్య ప్రజల జీవితం సుఖంగా ఉండాలంటే, ఆరోగ్యంగా ఉండటానికి మద్యపాన నిషేధం అమలుచేయాలని తీర్మానించింది అంబేద్కర్.

**విశ్వవిద్యాలయ దిశానిర్దేశం:** విశ్వవిద్యాలయాలు యోగ్యతా పత్రాలు ఇచ్చే కర్మాగారాలు మాత్రమే కారాదని, నాణ్యమైన విద్యను అందిస్తూ, విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి కలిగించాలని సూచించిన విజ్ఞానధనుడు అంబేద్కర్.

**డా.వి.రామకృష్ణ, సహాయాచార్య, విద్యా విభాగం**

**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం.**



చిత్రం..
టి.నాగస్పందన బి.టెక్.ఫైనల్



చిత్రం..
రమన్
(ఎమ్.ఎస్సీ.
ఆక్వా
కల్చర్)

## బహుజన బాంధవుడు

పేదరికంలో పుట్టి ఆర్థిక సామాజిక బాధలను అధిగమించి ఎదిగాడు దేశోద్ధారకుడు,బడుగు బలహీన వర్గాల ఉద్ధారకుడు.
వెనకబడినజాతులకు జవసత్వాలనిచ్చిన దళిత జన ఉత్తేజకుడు.
అణిచివేత, అహంకార,ఆధిపత్య శక్తులను అణగతొక్కి పైకెగసిన నాయకుడు. పుట్టటమే పాపము, బ్రతకటమే శాపము సమాజంలో తిరగడమే నేరమైన జనాలకోసం పాటుపడి, చితికిన బ్రతుకులకు జీవం పోసిన సమసమాజ స్థాపకుడు.
అధికుడేవారు అధముడెవరు, అధికారానికి అనర్హుడెవరని పోరుచేసిన ధీరుడు, పరిపాలన పదవిని చేపట్టిన వీరుడు.
పేదలను ఆదరించి, ముందుండి నడిపించి, ఆటంకాలను అధిగమించి, పరిస్థితులను ఎదిరించాడు.
దేశ దశను మార్చి పరిపాలన దిశను చూపి
తన మేధాసంపత్తితో దశదిశలా దేశఖ్యాతిని నిలిపిన భరతమాత సుతుడు.బాబా అంబేద్కరుడు.

నూనె రమేష్,ఆర్ట్స్ కళాశాల, రాజమహేంద్రవరం.

## ధైర్యశీలి

ఆశలు చిగురించే వేళ
అణగద్రొక్కబడుతున్నాయి,
ఇలా..ఆవిరైన ఆశయాలెన్నో
నలిగిన – ఇరిగినమనస్సుల
అస్పృశ్యజనులెందరో ఆశయాల
చెట్టు ఫలించిన వేళ ఆలోచనలు మళ్ళీ
విజృంభించిన వేళ,
నవభారతజి
మానవసంబంధాల నిర్మాణాలను
నిర్మించిన
అగ్రనాయకుడు...
మనుష్యుల్లో అస్పృశ్య
ఆలోచనల చెదను
చెరిపిన ఒక ధీరుడు
తన బాట సామాన్యమైంది కాదు,
ఈ దేశ అంగవైకల్య ఆలోచనలను
చెరిపిన ఒక సామాన్యుడి బాట..
తన బాటలో
అంటరానితనమే ప్రధానం..
తాకితే మైలు అని
జీవించిన క్షణాలు అవి..,
సమాజ అస్పృశ్యత నివారణే
తన జీవిత ధ్యేయమై,
అస్పృశ్యత అను తెరను
తొలగించిన
విజయధైర్యశీలి,
నవభారత నిర్మాణ శిల్పి,
రాజ్యాంగ నిర్మాణకర్త
మన భారతరత్న
బాబాసాహెబ్ అంబేద్కర్!!

**కోమారపు సురేష్,**

**Bsc.పి.ఆర్.కళాశాల, కాకినాడ.**

## అంబేడ్కర్ మహాత్తమా అందుకో నీరాజనం!

అస్పృశ్యత మూలాలను ప్రశ్నించిన గళమా!
అసమానత పునాదులను పెకలించిన శరమా!
అపూర్వ సందేశాలను విరచించిన కలమా!
భరతజాతి అనుసరించు ఆశయాల పథమా!
అందుకో! అందుకో! నీరాజనం!
నీ ఘనత తలచుకోగా
యావద్భారత జనం!
"కులం పునాదులపైన జాతిని నిర్మించలేము,
నీతిని నిర్మించలేము" %––% అని పలికిన
అచ్చమైన సామాజిక సంస్కర్తా!
అందుకో! అందుకో! నీరాజనం!
నీ ఘనత తలచుకోగా యావద్భారత జనం!
నిక్కమైన ప్రజాస్వామ్య విలువలకై పోరాడి,
నిర్భీతిగ నీ భావన విశ్వమంత ప్రకటించి
నిశీధిలో వెలుగులు విరజిమ్మినట్టి భానుడా!
అందుకో! అందుకో! నీరాజనం!
నీ ఘనత తలచుకోగా యావద్భారత జనం!
నిజమగు స్వాతంత్ర్యానికి నిరంతరం శ్రమియించి,
జాతిజనుల స్వేచ్ఛ కొరకు అనుక్షణం తపియించి,
రాజ్యాంగం అందించిన ధీర దార్శనికుడా!
అందుకో! అందుకో! నీరాజనం!
నీ ఘనత తలచుకోగా యావద్భారత జనం!
సమసమాజ స్వప్నమా!
సఫలీకృత యత్నమా!
నవభారత స్తోత్రమా!
ప్రియ'భారత రత్న'మా!
అంబేద్కర్ మహాత్తమా!
అందుకో! అందుకో! నీరాజనం!
నీ ఘనత తలచుకోగా యావద్భారత జనం!

**నూజిళ్ళ శ్రీనివాస్, ఆంగ్లోపన్యాసకులు,**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆలమూరు.**

## జై భీమ్

అమ్మ చేయి పట్టుకుని అడుగులు వేస్తున్నప్పుడు
వంగి వంగి దండాలు పెడుతున్న వైనం...
నాన్న బెరుకు చూపులు చూస్తూ,
వంగి వంగి నడుస్తున్న సందర్భం...
అర్థంకాని బాల్యం
ఎందుకు భయపడుతున్నారు
ఎందుకు దూరం దూరం జరుగుతున్నారు
ఎన్నో ప్రశ్నలు మరెన్నో సందేహాలు
కొంత ఎదిగిన తరువాత కుల వైషమ్యాలు
జాతి వైషమ్యాలు అని మాట్లాడుకుంటుంటే
ఇవన్నీ ఏమిటనే ప్రశ్నలు ఉదయించగా,
కాలగతిలో నిరాదరణ ఎక్కువకాగా
సమాజాన్ని ఒక తాటి మీదకు తేవాలని
తపన మొదలైంది.
సాటి మనిషికి సాయం చేసే ప్రతిజీవి
గొప్పవాడే కదా!!
పుట్టినప్పుడు ఎవరు ఎవరో తెలియని సమాజంలో
మనం ఏర్పరుచుకున్న కట్టుబాట్లకు ఎందుకు
బలికావాలనే ప్రశ్న లోంచి
ఉదయించిన సూరీడు
ఈ అంబేద్కరుడు !!
రాజ్యాంగ రచనతో సమసమాజ
నిర్మాణం చేసిన ధీరుడు...
నాడు,నేడు,రేపు ఒకే మాట, ఒకే బాటగా
తరాలకు ఒక దిక్సూచిగా నిలిచిన
ఆదర్శప్రాయుడు అంబేద్కరుడు!!

**శ్రీమతి రాజనాల రాజేశ్వరి**

**సంస్కృతశాఖ,**

**SKR మహిళా కళాశాల, రాజమహేంద్రవరం.**




చిత్రం..
కె.ఆర్.ఆరాధ్య

## మానవత్వపు పరిమళం

దేశ సమైక్యత సమగ్రతకై నినదించిన..
నిష్కళంక దేశభక్తుడతడు..!
సర్వమానవ సమానత్వాన్ని చాటిచెప్పిన..
అద్వితీయ మానవతావాదియతడు..!
సామాజిక రుగ్మతలపై గళమెత్తిన..
మహోన్నత సంఘసంస్కర్తయతడు..!
వేలాది గ్రంథాలను అధ్యయనం చేసిన..
నడిచే అక్షర తపస్వియతడు..!
మనుషులంతా ఒక్కటేనని ఎలుగెత్తిన..
అనన్య సాంఘిక విప్లవనేతయతడు..!
అక్షరమే ఆయుధమని నిరూపించిన..
అసాధారణ విద్యాప్రభాతయతడు..!
దేశానికి దశ దిశ నిర్దేశ మార్గదర్శకుడిగా..
దార్శనికతగల ప్రజ్ఞా శిఖరాగ్రమతడు..!
దీన జనులకు దయార్ద్రహృదయుడిగా..
సమతామమతల పెన్నిధియతడు..!
అడుగడుగునా అవమానాలు ఆహ్వానించినా..
చెదరని దృఢసంకల్పానికి నిదర్శనమతడు..!
అతడే.. విశ్వవిఖ్యాత మేధో సంపన్నుడు..
విశ్వఖ్యాతి గాంచిన బాబాసాహెబంబేద్కరుడు..!

**బాలార్జున సత్యనారాయణ మాకే**

**తెలుగు భాషోపాధ్యాయుడు,**

**అమలాపురం.**

## విశ్వజ్ఞాని అంబేడ్కర్

శ్రీ భీమారావ్ రాంజీ అంబావదేకర్
అంటరానితనంఅస్పృశ్యతల
నెదుర్కొనిజి
గురుభక్తితో..అంబేద్కరై
విద్యాపిపాసతో..
సకల విద్యలును
ఆసక్తితో,అకుంఠిత దీక్షతో..
దేశ విదేశాలలో..అభ్యసించి
ప్రపంచ మేధావియై
భారతదేశ దిశానిర్దేశం కోసం..
రాజ్యాంగం రచించి
ఛాందసవాద వర్ణ వ్యవస్థపై
తిరుగుబాటు చేసి ధీరునిగా నిలచి
బడుగు జీవుల భవితకై నిమ్నజాతి
విముక్తికై రిజర్వేషన్లు కల్పించి
బౌద్ధమతం స్వీకరించి
అన్యాయాన్ని.. ఎదిరించిన
న్యాయవాది ప్రపంచ విజ్ఞానానికి
ప్రతీక అయిన విశ్వజ్ఞాని..
డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్..
ఓ మేధావీ..!
మీ మాటలే మా బాటగా
మా వంతు కృషిగా,బోధించి
సమీకరించి,పోరాడతాం!!
మా జన్మనుసార్ధకం చేసుకుంటాం.
జై భీమ్..!

**జిల్లెళ్ల రాజబాబు**

**తెలుగు అధ్యాపకులు**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల**

**రాజోలు.**



# సంప్రదాయం

మనిషి జీవితంలో ప్రకృతి సహజంగా ప్రసాదించినవే మంచిచెడులు, సుఖదుఃఖాలు, కష్టనష్టాలు ఇవన్నీ కూడా.... వీటన్నిటినీ సమ భావంతో ఎదుర్కోవడమే మానవ ధర్మం.

వీటికి ప్రతీకగానే ప్రతి సంవత్సరం ఉగాది పేరుతో సంవత్సర ఆరంభాన్ని షడ్రుచులతో కూడినఉగాది పచ్చడితో మొదలుపెడుతుంది తెలుగు సంప్రదాయం. మనిషికి మంచిని పంచే సంస్కారం ఉండాలి, చెడును ఖండించే ధైర్యం ఉండాలి. సుఖాన్ని అనుభవించే గలిగే హృదయం ఉండాలి, దుఃఖాన్ని భరించగలిగే ఓపిక ఉండాలి. కష్టాన్ని ఎదుర్కొనే తెగువ ఉండాలి, సుఖాన్ని అనుభవించే కుశలత ఉండాలి.సుదీర్ఘమైనది ఈ జీవనయానం అశాశ్వతమైనదీ జీవనప్రయాణం. విజ్ఞాన సముపార్జనతో వివేకాన్ని పెంచుకుంటూ, అజ్ఞానాంధ కారాన్ని తరిమికొడదాం, సుజ్ఞాన బోధనలు వింటూ, జాతి మత కుల రహిత సమాజ నిర్మాణంతో ముందుకు సాగిపోదాం. తెలుగుజాతి ఔదార్యాన్ని, ఔన్నత్యాన్ని, అఖండతను, ఐక్యమత్యాన్ని కొనసాగిద్దాం.

**కె.టి.వి.సుబ్బలక్ష్మి**
**గణితశాస్త్ర అధ్యాపకులు,**
**చాంబర్స్ డిగ్రీ కళాశాల, పాలకొల్లు.**

# యుగాది

ఉగస్య ఆది ఉగాది. ఉగా అనగా నక్షత్ర గమనం, జన్మ ఆయుష అని అర్థాలు.వీటికి ఆది(మొదలు) ఉగాది..అనగా ప్రపంచం జన్మ ఆయుషులకు మొదటి రోజు కనుక ఉగాది అయింది. ఇంకొక విధంగా చెప్పాలంటే,యుగం అనగా రెండు లేక జంట అని కూడా అర్థం. ఉగాదికి, వసంతానికిగల అవినాభావ సంబంధం,సూర్యునికి సకల ఋతువులకు ప్రాతః సాయం కాలాది త్రికాలములకు ఉషాదేవతాయే మాతృస్వరూపం. భారతీయ సంప్రదాయం ప్రకారం చైత్ర శుక్ల పాడ్యమి నాడే అనగా ఉగాది రోజున సృష్టి జరిగిందని పురాణ ఐతిహ్యం.ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. మొదటి సంవత్సరం, మొదటి ఋతువు,మొదటి మాసం. మొదటి తిథి ఐన పాడ్యమి నాడు మొదటి రోజును ఉగాదిగాజరుపుకుం టున్నాం. ఈ ఏడాదికి ప్లవనామ సంవత్సరం అని పేరు.ప్లవను ప్రతిభ, జ్ఞానానికి సంకేతంగా గుర్తిస్తారు.ఈ పండుగను ద్రావిడ భాషలు మాట్లాడే ప్రజలు మరాఠీ ప్రాంతానికి వ్యాప్తి చేస్తారు. అక్కడ ఈ పండుగ గర్వపడేలా పేరుపొందింది.ఉగాది సంప్రదాయానుసారంగా రైతులను గౌరవించే వేడుకగా చెప్పడంజరిగింది .రైతులతో పాటుగా తెలుగు వారు ప్రతీ ఒక్కరు తమదిగా భావించే పండుగ ఉగాది పర్వదినం.ఉగాదినాడు పంచాంగ శ్రవణాలతో పాటు పచ్చడికి విశేష ప్రాచుర్యం ఉంది. ముఖ్యమైంది ఉగాది పచ్చడి.ఇది షడ్రుచుల సమ్మేళనం.తీపి, పులుపు,కారం,ఉప్పు,వగరు,చేదు అనే ఆరు రుచులు కలిసింది ఉగాది పచ్చడి.వసంత నవరాత్రులు ఉగాది నుంచి మొదలై శ్రీరామనవమి వరకు కొనసాగుతాయి. నవరాత్రి ఆఖిరి రోజున రాముడు జన్మాంచాడని దానిని శ్రీరామనవమిగా జరుపుకుంటామని శాస్త్రసారం.

**చెల్లుబోయిన వెంకటలక్ష్మి.ఎమ్.బి.ఏ.తణుకు.**




భారతి దేవి, ఎస్సీ జియోఫిజిక్స్

# ప్రకృతి - ఉగాది

ఓ విద్యార్థి విద్యార్థిని
అనవసరపు ఆలోచనలను
చెడు సావాసాలను
అక్కరకు రాని అలవాట్లను అల్ప సంతోషాలను
విసర్జించు, వదిలేసేయ్
ఆకులు రాల్చే, శిశిరంలోని వృక్షం లాగ
విశ్వవిద్యాలయంలో..
విజ్ఞానాన్ని
విషయ పరిజ్ఞానాన్ని
వివేకాన్ని
వినమ్రతను పెంచుకో, పెంపొందించుకో.
ఆకులు చిగిర్చే వసంతంలోని వృక్షం లాగ

**వి.శిశిర వాసంతి, బి.ఎస్సీ**

# షడ్రుచులు

అన్ని అనుభవాల కలయికే జీవితం.
అన్ని రుచుల కలయికే ఉగాది పచ్చడి.
ప్రపంచానికి నీ చిరునవ్వు పంచి
చూడు. తిరిగి ఆనందాన్ని
బహూకరిస్తుంది. (తీపి - చిరునవ్వు)
సమయం పరీక్షించినప్పుడు సహనంతో




చూడు. గొప్ప అద్భుతాలను
అందిస్తుంది. (కారం -సహనం )
విరిగిన అలలను ఉత్సాహంతో
చూడు.ఎగసే కెరటాలు ప్రారంభిస్తుంది.
( ఉప్పు - ఉత్సాహం)
సవాళ్ళను ఆలోచనలతో స్వీకరించి
చూడు. ప్రశ్ననే సమాధానంగా
ఎదురొస్తుంది. (వగరు - సవాళ్లు)
పరిస్థితులుసహకరించనప్పుడు
నియంత్రణతోచూడు.జీవితానికే రాజుగా
నియమిస్తుంది. (పులుపు - నేర్పు )
మనసులో బాధ ఉంటే చిరునవ్వులు
ఆహ్వానించి చూడు. కన్నీళ్లను ఆనంద
భాష్పాలుగా మార్చేస్తుంది.
( చేదు - బాధ)

**యాళ్ళ యామిని, అధ్యాపకులు,**
**శ్రీమంగెన గురయ్య కళాశాల.**




**వలవల పావని**
**మంగెన గుర్రయ్య కళాశాల,లక్కవరం**

# ఉగాది..ఆశల పునాది

'శార్వరి'కి వీడ్కోలంటూ...
'ప్లవ'కు స్వాగతమంటూ ....
నవ పల్లవ విరాజితాలతో...
కోకిలమ్మ కూజితాలతో
వచ్చింది ఉగాది.
'శార్వరి'లో 'కరోనా'మరణ మృదంగం...
'ప్లవ 'వలో కరోనా కను మరుగవాలి
చైత్ర మాస ఆనందాలకు ఛత్రం పడుతూ...
గున్నమావి చిగురు
తిన్న కోయిలమ్మ గొంతులో...
వేపచిగురు జిలుగులతో..
ఆరు రుచుల మేళవింపుతో..
నవరస సమ్మిళితంతో..
కోకిల'కుహూకుహూ'లు వినసొంపుగా ...
పొంగే మది ఉల్లాసంతో...
'ఫలరాజం' మామిడి నోరురించగా...
ప్రకృతి పరవశించడమే ఉగాది.
జలశిరుల కళకళలతో..
హరిత వనాల పరవశంతో..
ధరిత్రి మాతకు హరిత మాలికలు
సమర్పణ చేద్దాం!
జలకాలుష్యం అడ్డుకొని
మత విద్వేషలకు మట్టుపెట్టి
ఆయురారోగ్యాలతో .....
అందరం నవ్యవత్సరంలో
హరివిల్లులు నిర్మిద్దాం.
అందరికీ ఈఉగాది కావాలి అశల పునాది!!

**డా.టి.పార్థసారథి**
**ప్రకాశం డిగ్రీ కళాశాల,కొయ్యలగూడెం.**

# సంవత్సరాది

ఆది పండుగై
జంట పాదాలపై
త్రికరణ శుద్ధిగా
చతుర్ముఖాలతోజి
పంచభూతాలు సాక్షిగా
షట్చక్రవర్తులై...
సప్తాశ్వాలు పై
అష్ట దిక్పాలకులు నడుమ
నవరసాలను ఒలికించడానికి
దశ దిక్కులను ఏలుతూ
మానవ దేహ రాజ్యంలోని ...
అనారోగ్యాది శత్రువులను అణిచివేయడానికి
ఆరోగ్యాన్ని అందించటానికి
అరవై చక్రాల రథంపై
బయలుదేరి వస్తుంది..!
ఈసురోమని నీరసపడినవారికి
ఉత్సాహమివ్వడానికి
ఉగ్రూతలూగుతూ...
వస్తుంది ఉగాది పండుగా...!!
మోడుబారిన బ్రతుకులను
చిగురింప చేయటానికి
చిరునవ్వులతో వస్తున్న...
ఆ రాకకు స్వాగతం పలుకుతూ...
పచ్చటి కొమ్మల మధ్య
కోయిల యిలను కుహు కుహు రాగాలతో
సందడి చేయడానికి సంబర పడుతుంది
ఆ సంబరాన్ని చూసి నింగి పురివిప్పిన
నెమలిలా నాట్యమాడుతుంది..!
చిగురించిన పచ్చదనాన్ని
చీరగా ధరియించినట్లు ధరిత్రి మైత్రితో
మైమరిసిపోతుంది..!
నీరజనిస్తుంది, గాలి ధ్వనిస్తుంది, అగ్ని
జ్వలిస్తుంది!
ఆరు రుచులు పరమార్థాన్ని తెలియచేస్తుంది...
ఆకలిని కలిగించడానికి
కొత్త బెల్లం మూలమైతే
కఫ వాతాల్ని వంచించడానికి
పులుపు తెలుపే చిహ్నం.
దేహ దారుఢ్యానికి
శరీరంలో క్రిములను నశింపచేయటానికి...
కారం శ్రీకారమైతే
జీవ క్రియలు సక్రమవ్వడానికి
వగరు గురువు...
భయాన్ని బట్టబయలు చేసి
ఉత్సాహానికి ఉపిరిపపోస్తుందని
ఉప్పు చెప్పెను..కుష్ఠ దృష్టి... రోగాలకు
చేదు ఒక ఆయుర్వేదం ఆవుతోంది.
సుఖాలను చిగురింపజేస్తూ
కష్టాలను కడతేర్చేటి తెలుగు వారి
తొలి పండుగ...ఉగాది!!

**పోతంశెట్టి గంగాశివరామకృష్ణ**
**తెలుగు అధ్యాపకులు, శంఖవరం**




# మంచిమాట




న్యాయ శీలురు,ధర్మ బుద్ధులు, స్వకర్మ నిరతులు, సత్య వాదులు అయిన వారిని మాత్రమే అందరూ ప్రేమిస్తారు.

'సహనమే సంస్కృతి' - రాధాకృష్ణన్

# నన్నయకు రూ.8.30 కోట్లు మంజూరు

**రాజమహేంద్రవరం ఎంపి,**
**వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్**
**మార్గాని భరత్‌రామ్‌తో ఇంటర్వ్యూ...**

ఆయన బ్యాట్ పడితే పరుగుల వరద, కెమేరా ముందుకొస్తే కలెక్షన్ల పరదా..రంగం ఏదైనా తాను అరంగేట్రం చేశారంటే బొమ్మ దద్దరిల్లాల్సిందే.. స్కోరు బోర్డు పరుగులు పెట్టాల్సిందే!! ఆయనే మన ఎంపీ మార్గాని భరత్‌రామ్. రాజమహేంద్రవర నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో భరత్ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ క్రీడాభివృద్ధికికృషిచేస్తు,విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు. (వారితో ఎడిటర్ ముఖాముఖి)

**సర్.నమస్సులు ! తమ విద్యాభ్యాస విషయాలు....**
సాంస్కృతిక రంగానికి పుట్టినిల్లు అయిన రాజమహేంద్రవరంలో జన్మించాను. ఊటీలో చదవి, అమెరికాలో ఎంబీఏ, ఎంఐబి పూర్తి చేసాను.ప్రజలఅండదండలతో సినిమా, రాజకీయాలలో గుర్తింపును సాధించి ప్రజాసేవకు అంకితమయ్యాను.

**నన్నయ విశ్వవిద్యాలయంపై అభిప్రాయం...**
ఉభయగోదావరి జిల్లాల్లోని నాలుగు వందలకు పైగా కళాశాలలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఉంది. దీనిని దేశంలోనే ఉత్తమ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దాలనే ఆలోచనలో ఉన్నాం. భవిష్యత్‌లో విశ్వవిద్యాలయం ప్రగతి పథంలో పరుగులు తీస్తుంది.



**నన్నయ విశ్వవిద్యాలయ క్రీడాభివృద్ధికి చేస్తున్న కృషి...**
విశ్వవిద్యాలయంలో క్రీడాభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటున్నాం. "కేంద్ర ఖేలో ఇండియా" పథకంలో రూ 20 కోట్ల ఎనభై ఐదు లక్షలతో కేంద్ర నిధులకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. తొలివిడతగా 8 కోట్ల 30 లక్షలు మంజూరు అయ్యాయి. వీటిలో 4.50 రూ.కోట్లు మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, 3.80 రూ.కోట్లుతో 50 మీటర్ల సామర్థ్యంతో స్విమింగ్ పూల్ ఏర్పాటుకు పరిపాలన పరమైన ఆమోదం లభించింది.

**తక్కువ కాలంలో వర్సిటీకి నిధుల సమీకరణ...**
ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి తక్కువ కాలంలో కేంద్ర ఖేలో ఇండియా నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నాను. విశ్వవిద్యాలయ వీసీ ఆచార్య జగన్నాథరావు మరియు అధికారులు సమయానికి ప్రతిపాదనలు పంపించడం, ఉన్నతాధికారులు వాటిని ఆమోదించడం, త్రిసభ్య కమిటీ పరిశీలన నివేదిక వంటి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా తక్కువ కాలంలో వర్సిటీకి నిధులు వచ్చాయి.

**మిగిలిన నిధులు వచ్చే అవకాశాలు ఉన్నాయా సర్..**
ఖేల్ ఇండియాసంస్థ నుంచి తొలివిడతగారూ.8.3 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్, ఇండోర్ స్టేడియం నిర్మాణాలు చేపట్టండి. అథ్లెటిక్ గ్రౌండ్ నిర్మాణానికి సంబంధించి ఇంకా నిధులు మంజూరు కావల్సి ఉంది. దానిపై మరోసారి కేంద్ర క్రీడలశాఖామంత్రిని కలిసి చర్చిస్తాను.

**నన్నయ వర్సిటీ అభివృద్ధి ప్రతిపాదనలు...**
నన్నయ యూనివర్సిటీలో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌ను త్వరలో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం. రూ.12 కోట్లతో నన్నయ మ్యూజియం, నన్నయ విశ్వవిద్యాలయంలో హెచ్.ఆర్.డి సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలుసిద్ధంచేస్తున్నాం.సంఘసంస్కర్త కందుకూరి స్థాపించిన హితకారిణీ విద్యా సంస్థలను విద్యా శాఖలో విలీనానికి చర్యలు తీసుకుంటాం.

**యువతకు సూచన...**
లక్ష్యాలను ఎంచుకోండి.. దానికి అవసరమైన సాధన చేస్తూ గమ్యాలకు చేరుకొండి. సమయం, శక్తి ఉన్నప్పుడే సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరండి.

సంతోషం సర్.ఉభయగోదావరి జిల్లాల విద్యాకేంద్రమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి మరింత సహాయసహకారాలు అందిస్తారనిఆకాంక్షిస్తున్నాం.యువనాయకుడుగా రాజమహేంద్ర వరం ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆశిస్తున్నాం. నన్నయవాణి తమకు కృతజ్ఞతల్ని అందిస్తుంది.

**నమస్కారం సర్.**
**థాంక్యూ, మళ్ళీకలుద్దాం.**

## ఉగాది పల్లె పడుచు

కొక్కురోకో అని కోడి కూత కూయగానే
కమ్మనైన కలలన్నీ కళ్ళముందు
కదిలి కవ్వింతలు పెడుతుంటే
కలవరపడి నిద్ర లేసి..
కరిగిపోతున్న చీకటికి సలాం చెప్పి
వెలుగునిచ్చే సూర్యునికి స్వాగతం పలికి
వాకిట కల్లాపు జల్లి
వరిపిండి ముగ్గు పెట్టి
నిర్మల మనసు కలిగి
తులసి కోట చుట్టూ తిరిగి
సొగసుపూల చీరకట్టి
సిగలో సిరిమల్లెల మాల చుట్టి
నీలాల కళ్ళకి కాటుక పెట్టి
నుదిటిన తిలకం దిద్ది
నడుమున కడవను పెట్టి
కట్ట మీద నడిచి పోతుంటే..
వసంత కోయిల గానంలా..
చిటారు కొమ్మల చిగురుటాకులకు
రంగులద్దిన హరివిల్లులా..
వేపపూత చేదులా..
చింతపండు పులుపులా..
తేనెలూరే తీపిలా..
కారం..వగరు కలగలిసిన
ఉగాది పచ్చడి రుచిలా ఉన్న..
ఆమె మా తెలుగింటి
ఉగాది ఆడపడుచు..!!

**ఆర్.ఎస్.బి.టెక్.(సివిల్)**

# షార్ట్ ఫిలిం కాంటెస్ట్‌కు మే 13 వరకు గడువు పెంపు




**13.04.2021,మీడియాసెల్:-**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు కోరిక మేరకు మీడియా సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షార్ట్ ఫిలిం కాంటెస్ట్ కు మే 13వ తేది వరకు గడువు పెంచినట్లు ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. మంగళవారం విశ్వవిద్యాలయంలో దీనికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేసారు. "కోవిడ్ 19 నన్నయ విద్యా వికాసం"అనే అంశంపై షార్ట్ ఫిలిం కాంటెస్ట్ నిర్వహిస్తున్నామని, కోవిడ్ సమయంలో విశ్వవిద్యాలయం తీసుకున్న జాగ్రత్తలు, ఆన్లైన్ ప్లాట్ ఫాం అభివృద్ధి, 75 వెబినార్ల నిర్వహణ, ఆన్ లైన్ తరగతులు, క్యాంపస్ శానిటేషన్, పరీక్షల నిర్వహణ, ప్రస్తుత పరిస్థితులు మరియు విశ్వవిద్యాలయ అభివృద్ధికి విద్యార్థుల ఆలోచనలు వంటి అంశాలపై విశ్వవిద్యాలయ అభివృద్ధిని ప్రతిబింబించేలా షార్ట్ ఫిలిం రూపొందించాలని అన్నారు. 5 నిమిషాల నిడివిలో కాపీ రైట్స్ సమస్యలు రాకుండా విశ్వవిద్యాలయ అభివృద్ధికి అద్దంపట్టే విధంగా షార్ట్ ఫిలిం రూపొందించి మే 13 తేది నాటికి మీడియా సెల్ కు సమర్పించాలని చెప్పారు. దీనిలో విజేతలైన వారికి ప్రథమ బహుమతి రూ.3000, ద్వితీయ బహుమతి రూ.2000, తృతీయ బహుమతి రూ.1000 మరియు షార్ట్ ఫిలింలో భాగస్వామ్యమైన వారందరికి మీడియా సెల్ సర్టిఫికెట్ ప్రదానం చేస్తామని తెలియజేసారు. దీనిని విశ్వవిద్యాలయ విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని ప్రతిభను కనపరచాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు.

## ఆర్ఓ ప్లాంట్‌ను బహూకరించిన శేషారెడ్డి



**13.04.2021,మీడియాసెల్:-**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయా నికి మంచినీటి సౌకర్యార్థం ఆర్.ఓ. ప్లాంట్లను ఆదిత్య విద్యా సంస్థల అధినేత నల్లమిల్లి శేషారెడ్డి బహుకరించారు. సోమవారం విశ్వవిద్యాలయంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు వీటినిప్రారంభించిఈవివరాలను తెలియ జేశారు. ఆదిత్య విద్యాసంస్థల అధినేత శేషారెడ్డి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని ఉమెన్స్ హాస్టల్, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, గెస్ట్ హౌస్ భవనాలలో మంచినీటి సౌకర్యాలు మూడు ఆర్.ఓ ప్లాంట్లను బహుకరించా రని అన్నారు. విద్యార్థులు వీటిని సమర్థవంతంగా ఉపయోగించు కోవాలని తెలియజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిలో సౌకర్యాల కల్పనలో భాగస్వామ్యం అవుతున్న శేషారెడ్డిని అభినందించారు.ఈసందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ 25% అనారోగ్యాలు తాగునీటి సమస్య ద్వారానే వస్తాయని కాబట్టి మంచి నీటిని ఎక్కువ తాగుతూ ఆరోగ్యవంతంగా జీవించాలన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి వీసీచేస్తున్న కృషిని అభినందిస్తూ భవిష్యత్తులో మరింత సహకారాలు అందిస్తామని తెలియజేశారు. విద్యార్థులు ఉద్యోగ ఉపాధి సంబంధిత అంశాలపై దృష్టి సారించి దానికి సంబంధించిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి అశోక్, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ సుగుణ విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.



భారతీయ సమాజానికి
శ్రీ పూలే
దంపతులు చేసిన
సేవలు
చిరస్మరణీయాలు!!

